పెనుమంత్రలో పంద్రాగస్టు సంబరాలు

పెనుమంత్ర: మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ డీవీఎస్ అశోక్‌వర్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వి.సురేంద్రకుమార్, మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏడీఆర్ ఎం.భరత్ లక్ష్మి, పెనుమంత్ర, మార్టేరులో ఆయా గ్రామ సర్పంచ్‌లు తాడిపర్తి ప్రియాంక, మాట్టాకుమారి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పెనుమంత్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అన్నపూర్ణ ట్రస్ట్, డాక్టర్ ఎంవీ రామకృష్ణారెడ్డి ట్రస్ట్, తేతలి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన నగదు బహుమతులు అందజేశారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

పోడూరు: కవిటం పరకాల ట్రస్ట్ తరఫున మండలంలోని 5గురు పేద విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ట్రస్ట్ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సతీష్ చేతుల మీదుగా విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన తరుణి మహిళా సంస్థ సౌజన్యంతో విద్యార్థినులకు సైకిళ్లు అందజేసినట్లు తెలిపారు.

వాడవాడలా జెండా పండుగ

నరసాపురం రూరల్: నరసాపురం పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పలుచోట్ల జాతీయ జెండాను ఎగుర వేసి దేశభక్తిని చాటుకున్నారు. తొలుత నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, మండల పరిషత్ కార్యాలయం, చేపల మార్కెట్, మున్సిపల్ కార్యాలయాల వద్ద జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ప్రసాదరాజు సత్కరించి ప్రశంసా పత్రాలు, జ్ఞాపిక లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ం వద్ద జెండాను ఆవిష్కరించి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి పార్టీ నాయకులు, అభిమానులతో కలసి 125 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో భాంగంగా తొలుత అంబేద్కర్ విగ్రహానికి, స్టీమర్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి, గాంధీబొమ్మ సెంటర్‌లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటీష్ బానిస బంధాలను ఛేదించి దేశ విముక్తిని సాధించేందుకు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన స్వాతంత్య్ర సమరయోధులకు ఘన నివాళులర్పిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి - నాదేశం, నేల తల్లికి నమస్కారం- వీరులకు వందనం. కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

నరసాపురం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఫాజిల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో టేలర్ హైస్కూల్ విద్యార్థులు స్కౌట్ ప్రదర్శించగా, పోలీసులు గౌరవ వందనం చేశారు. తహశీల్దార్ ఫాజిల్ జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం సొసైటీ వద్ద త్రిసభ్య కమిటీ చైర్మన్ దొంగా మురళీకృష్ణ, సీతారామపురం సొసైటీ వద్ద త్రిసభ్య కమిటీ చైర్మన్ పులపర్తి ప్రతాప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో జెండా పండుగను పురస్కరించుకుని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణల్లో అలరించారు. దేశభక్తి గీతాలను ఆలపించారు.


నరసాపురంలో జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొన్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


పెనుగొండలో నృత్య ప్రదర్శనలు ఇస్తున్న చిన్నారులు


పెనుగొండలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సర్వ మతాల ప్రతినిధులు

మండల పరిషత్ కార్యాలయంలో..

మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మైలాబత్తుల సోనీ జెండాను ఆవిష్కరించారు. కారక్రమానికి చీఫ్ విప్ ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు

పెనుగొండ: దేశ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మంగళవారం పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉద్యమ గీతాలు, స్వాతంత్య్ర పోరాట ఘట్టాలను చిన్నారులు అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి మల్లి, మండల కన్వీనర్లు నలిమిల్లి బాబిరెడ్డి, బాలం సత్తిరాజు, పలివెల శ్రీను, చెవ్వేటి రాజు, షరీఫ్, తిక్కరెడ్డి పవన్, చిన్నం రామిరెడ్డి, తాడి సుబ్బిరెడ్డి, పిల్లి చాముండి, పిల్లి వెంకట రమణ పాల్గొన్నారు.

సమరయోధునికి సత్కారం

స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా వడలిలో సమర యోధుడు బొబ్బిలి అప్పారావును ఘనంగా సత్కరించారు. సర్పంచ్ కాసాని విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి గణేష్,, చిటికెన దుర్గాభవానీ బాబీ, సొసైటీ అధ్యక్షుడు రంభ సూర్యనారాయణ, బీసీ సెల్ కన్వీనర్ కాసాని శ్రీను, మద్దు శ్రీనివాసరావు, బండారు దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సర్వ మతాల ప్రతినిధులతో పతాకావిష్కరణ

పెనుగొండ: భారత స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పెనుగొండ, ఆచంట మండలాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాలు, వివిధ ట్రేడ్ యూనియన్లు, గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. పెనుగొండ ఏఎంసీ వద్ద చైర్మన్ వెలగల వెంకట రమణ, ఆచంట ఏఎంసీ వద్ద చైర్మన్ చిల్లే లావణ్య, ఆచంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కోట సరోజిని, కొడమంచిలి, ఎ.వేమవరం, పెనుమంచిలి పంచాయతీల వద్ద సర్పంచ్‌లు సుంకర సీతారామ్, జక్కంశెట్టి చంటి, గణేశేల శేషవాణి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పెనుగొండ, ఆచంట ఏఎంసీ వైస్ చైర్మన్లు తానేటి నాగ మల్లేశ్వరరావు, గుబ్బల వీర బ్రహ్మం, వైస్ ఎంపీపీలు తోలేటి శ్రీను, పాలపర్తి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శులు మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, వై ట్ల కిషోర్‌కుమార్, కోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద, పలు ప్రాంతాల్లో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెనుగొండ మండలంలో..

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, పంచాయతీలో నక్కా శ్యామలాసోనీ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు గురుమూర్తి రెడ్డి,, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ జీవీవీ నాగేశ్వరరావు, ఎస్సై ఎన్‌వీవీ రమేష్, ఎస్వీకేపీ విద్యాసంస్థల్లో పాలకవర్గ సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు, సిద్ధాంతం పంచాయతీ వద్ద సర్పంచ్ చింతపల్లి గనిరాజు, వడలిలో సర్పంచ్ కాసాని పెద్దిరాజు,, రామన్నపాలెంలో సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి, మునమర్రులో తోట వెంకట సత్య నాగరత్నం, దేవలో సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ, సోమరాజు చెరువులో సర్పంచ్ దంపనబోయిన హరి, తామరాడలో సర్పంచ్ మాకినీడి కోట సత్యనారాయణ, వెంకట్రామపురంలో సర్పంచ్ పిల్లి అనంతలక్ష్మి పతాకావిష్కరణ చేశారు.

త్యాగధనులను స్మరించుకోవాలి

పోడూరు: స్వతంత్ర భారత్ కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కవిటంలో పరకాల ట్రస్ట్ భవనం వద్ద ప్రముఖ వైద్యులు డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సతీష్, ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్, జాయింట్ ట్రెజరర్ పరకాల అప్పారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పరకాల మణిబాబు, మాజీ సర్పంచ్ కర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిన్నూరు సొసైటీ వద్ద చైర్మన్ డీటీడీసీ బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు, సొసైటీ సీఈఓ పెచ్చెట్టి రామకృష్ణ, సొసైటీ సభ్యులు గోగులమండ విజయాదేవి, పెచ్చెట్టి ముత్యాలరావు, మాజీ అధ్యక్షుడు తులసీరావు పాల్గొన్నారు. పండితవిల్లూరు గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ ఇళ్ల లక్ష్మీచంద్రిక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపించారు. సొసైటీ చైర్మన్ గెద్దాడ ఏకలవ్య, ఉప సర్పంచ్ సదమళ్ల వెంకటేష్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్యులకు సత్కారం

కవిటంలో పరకాల ట్రస్ట్ ఆధ్వర్యాన మహిళా భవన్‌లో నిర్వహిస్తున్న ఉచిత హోమియో వైద్యశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకను మంగళవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆసుపత్రిలో సేవలందిస్తున్న డాక్టర్ పావని, డాక్టర్ జనార్దన్‌లను ట్రస్ట్ చైర్మన్ సూర్యమోహన్, జాయింట్ ట్రెజరర్ పరకాల అప్పారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పరకాల మణిబాబులను ఈ సందర్భంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో గాదె ముత్యాలమ్మ, మాజీ సర్పంచ్ కర్రి వెంకటరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పాలకోడేరు: స్వతంత్ర భారతం నేడు ప్రమాదంలో పడిందని, కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శృంగవృక్షం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అత్యం సూర్యప్రకాశరావు అన్నారు. గ్రామంలోని బస్టాండ్, కళ్యాణ మందిరం ఉన్న మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. స

దేశాభివృద్ధికి కృషి చేయాలి

యలమంచిలి: దేశాభివృద్ధికి కృషి చేయడమే నిజమైన దేశభక్తని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, లక్ష్మీపాలెం సర్పంచ్ గటిగంటి మహేష్, తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

త్యాగమూర్తుల ఆశయాలను సాధిద్దాం

పాలకొల్లు అర్బన్: దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లులోని పార్టీ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్సీ శ్రీనివాస్, కన్వీనర్ శ్రీహరి గోపాలరావు (గోపి) ఎగురవేశారు. అలాగే గాంధీబొమ్మల సెంటర్‌లో జాతీయ పతాకాన్ని, వైసీపీ పతాకాన్ని శ్రీనివాస్, గోపిలు ఎగురవేశారు. దేశాలమ్మ గుడి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, పట్టణ, మండల కన్వీనర్లు చందక సత్తిబాబు, ఎం.మైఖేల్‌రాజు, చిట్టూరి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు. యాళ్లవాని గరువు సచివాలయం వద్ద రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు పాలపర్తివారి పేట, గాంధీ బొమ్మల సెంటర్లలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు జాతీయ జెండాను ఎగుర వేశారు. సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, నాయకులు పాల్గొన్నారు. మొగల్తూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు, సొసైటీ చైర్మన్‌లు జెండాను ఎగుర వేయగా,, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అనితా కుమారి, మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీలు కవురు సీతామహాలక్ష్మి, కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎం .వీరబాబు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ దినేష్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.


మొగల్తూరు పాలపర్తివారి పేటలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

విద్యార్థులకు నగదు బహుమతులు

మొగల్తూరు: నరసాపురం మండలం తూర్పు తాళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998–99 బ్యాచ్‌కు చెందిన మనసేవా సంస్థ సభ్యులు పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు మంగళవారం నగదు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలుసుకున్న పూర్వ విద్యార్థులు గత ఏడాదిలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు మనసేవా సంస్థ ద్వారా రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు అందజేశారు.

విద్యార్థులకు నగదు బహుమతి, యూనిఫామ్‌లు

మొగల్తూరు: 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని కేపీ పాలెం, ముత్యాలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు బహుమతి, యూనిఫామ్‌లు అందజేశారు. కేపీ పాలెంలోని జూనియ కళాశాల విద్యార్థులు 30 మందికి మొగల్తూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యూనిఫామ్ అందజేయగా, పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు జేవీ నర్సింహమూర్తి, జూనియర్ కళాశాల అధ్యాపకుడు చింతపల్లి కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన తాయ్యేటి శేషమ్మ జ్ఞాపకార్థం మనుమలు శిష్టా సోదరులు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు.


తూర్పుతాళ్ళు హైస్కూల్ విద్యార్థులతో పూర్వ విద్యార్థులు

నేడు పాలకొల్లులో వైఎస్సార్ సీపీ సమావేశం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లులోని వైఎస్సార్ సీపీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటలకు పాలకొల్లు మండల వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణాధ్యక్షుడు చందక సత్తిబాబు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు పాలకొల్లు పట్టణ కార్యకర్తల సమావేశం, సాయంత్రం 4గంటలకు యలమంచిలి మండల కార్యకర్తల సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)ను పరిచయం చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.